క్లుప్తంగా

పోలీస్‌స్టేషన్ భవనాన్ని పరిశీలించిన డీఎస్పీ

నిడమనూరు : నూతన పోలీస్‌స్టేషన్ భవనాన్ని మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు శుక్రవారం పరిశీలించారు. స్టేషన్ భవనం శిథిలావస్థకు చేరడంతో మండల పరిషత్ కాంప్లెక్స్ భవనంలోకి మారుస్తున్నారు. భవనంలో పలు నిర్మాణాలు చేపట్టారు. డీఎస్పీ భవనంలోని రిసెప్షన్ సెంటర్, ఫిర్యాదుల విభాగం, కంప్యూటర్ గది, వైర్‌లెస్ సెట్ వాటి సౌకర్యాల కల్పనకు ఏర్పాట్లు పరిశీలించి, పలు సూచనలు చేశారు. మండలంలో ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి పర్యటన ఉన్న నేపథ్యంలో పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి భవనం ప్రారంభించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

గుర్రంపోడు : మండలకేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుల చిత్రపటానికి పీఏసీఎస్ చైర్మన్ చనమల్ల యాదవరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పామనగుండ్ల వెంకన్న, డైరెక్టర్లు పానుగోటి అర్జున్‌రావు, కొమ్ము సుదర్శన్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

చందంపేట : వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి సూచించారు. డిండి ప్రాజెక్టు అలుగుపోస్తుండడంతో శుక్రవారం మండలంలోని నక్కలగండి ప్రాజెక్టును పరిశీలించారు. నీటి ప్రవాహాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. డిండి ప్రాజెక్టు అలుగుపారుతుండడంతో ప్రజలు అప్రమత్తండా ఉండాలని సూచించారు. అనంతరం మన్నెవారిపల్లి వాగును పరిశీలించారు. వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలను నిలిపివేశారు. ఆర్డీఓ వెంట తహసీల్దార్ శ్రీధర్‌బాబు, ఇరిగేషన్ శాఖ డీఈ చక్రపాణి, ఆర్ఐ సురేష్ తదితరులున్నారు.

హమాలీలకు దుస్తుల పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న అంకతి సత్యం

నిడమనూరు : మార్కెట్ హమాలీలకు దుస్తులను మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం శుక్రవారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మార్కెట్ ఆదాయ వనరుల కల్పనలో హమాలీలకు ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. సహకార ధాన్యం కొనుగోళ్లలో వేగంగా కాంటాలు, ఎగుమతులు చేసి, ఎంతగానో సహకరించారని తెలిపారు. రూ.30 వేల వ్యయంతో 19 మంది హమాలీ వర్కర్లకు యూనిఫాం అందజేశారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి తోట చందర్‌రావు, మార్కెట్ వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులు బెల్ల అశోక్, మన్నెం శంకర్, పోలగాని పరుశురాములు, ఎం వెంకటేశ్వర్లు, బొడ్డు లింగయ్య తదితరులు ఉన్నారు.

సాయి సన్నిధిలో లక్ష గాజుల పూజ



లక్ష గాజుల పూజలో పాల్గొన్న మహిళలు

చింతపల్లి: మండల కేంద్రంలోని షిర్డీ సాయినాథుడి దేవాలయంలో శుక్రవారం లక్ష గాజుల పూజ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం 10గంటల నుంచి సామూహిక కుంకుమార్చనలు లక్ష గాజుల పూజా కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు. మహిళలు వేరే సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ రేణుక రాజేశ్వరి పీఠాధిపతి మేలురి నవీన్ శర్మ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది మాదిరిగానే త్రివర్ణ పతాకంతో సాయినాథుడికి ప్రత్యేక అలంకరణ ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మంచిగంటి ధనంజయ, ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి వెంకటయ్య, కోశాధికారి ఊరే కృష్ణయ్య, కుంభం పుల్లారెడ్డి, క శ్రీనివాస్ పాల్గొన్నారు.

జూదం ఆడుతున్న నలుగురు అరెస్ట్

చింతపల్లి : జూదం ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసిన సంఘటన శుక్రవారం చింతపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. చింతపల్లి ఎస్ ఐ ముత్యాల రామూర్తి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని వింజమూరు గ్రామ శివారులో గుట్టు చప్పుడు కాకుండా కొందరు వ్యక్తులు జూదం ఆడుతున్నారని సమాచారం మేరకు శుక్రవారం దాడులు నిర్వహించి రెడ్ హ్యాండెడ్ గా నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు వ్యక్తులు పరారిలో ఉన్నట్టు ఎస్ఐ తెలిపారు. వారి వద్ద నుంచి మూడు మోటార్ సైకిళ్లు, ఐదు సెల్ ఫోన్లు, రూ.2500 నగదు స్వాధీనం చేసుకొని ఆ వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్టు ఎస్ఐ తెలిపారు.

వాడవాడలా త్రివర్ణ శోభితం

మిర్యాలగూడ, దేవరకొండ, నాగార్జన సాగర్ నియోజకవర్గాల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అన్ని గ్రామాల్లో వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యాలయాల్లో అధికారులు, ప్రతినిధులు జాతీయ జెండా ఆవిష్కరించారు.

- సాక్షి, నెట్‌వర్క్



దేవరకొండ : స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



మిర్యాలగూడ : సబ్ కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసి సెల్యూట్ చేస్తున్న సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, తదితరులు



హాలియా : 200మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న టైం స్కూల్ విద్యార్థులు



దేవరకొండ : క్యాంపు కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్



మిర్యాలగూడ : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ టౌన్ : మున్సిపల్ కార్యాలయంలో జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న కమిషనర్, ఎమ్మెల్యే, తదితరులు



మిర్యాలగూడ టౌన్ : కోర్టు ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తి వేణు



మిర్యాలగూడ : బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు, తదితరులు



మిర్యాలగూడ : కాంగ్రెస్ కార్యాలయంలో..



మిర్యాలగూడ : కొండ్రపోల్ జెడ్పీహెచ్ఎస్‌లో..



పెద్దవూర : జెండాకు వందనం చేస్తున్న అధికారులు



హాలియా : జాతీయ జెండాను ఎగురవేస్తున్న మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి



తిరుమలగిరి(నాగార్జున సాగర్) : ఎంపీడీఓ కార్యాలయంలో..



గుర్రంపోడు : తహసీల్దార్ కార్యాలయంలో..



హాలియా : ఎంపీడీఓ కార్యాలయంలో..



మాడుగులపల్లి : తిరంగా ర్యాలీలో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, తదితర నాయకులు



త్రిపురారం : స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న జనగణమన నిత్య గీతాలాపన కమిటీ సభ్యులు



దేవరకొండ : ఆర్డీఓ కార్యాలయంలో..



దేవరకొండ : కూరగాయల మార్కెట్‌లో ..



కొండమల్లేపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో..



హాలియా : కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..



నిడమనూరు : తహసీల్దార్ కార్యాలయంలో..



డిండి : తహసీల్దార్ కార్యాలయంలో..



చింతపల్లి : తహసీల్దార్ కార్యాలయంలో..



చందంపేట : తిమ్మాపురం పీఏసీఎస్ ఆధ్వర్యంలో..

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ



జర్నలిస్టులకు పట్టాలు అందజేస్తున్న ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ

మిర్యాలగూడ : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడలోని పేద జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాలను శుక్రవారం ఎంపీ కుందూరు జయవీర్‌రెడి,డ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిస్టుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇచ్చిన హామీ మేరకు పట్టాలు అందించడం ఆనందంగా ఉందన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి తాము నిరంతరం కృషి చేస్తామన్నారు. మిర్యాలగూడ అభివృద్ధిలో పార్టీలకతీతంగా అందరూ కలిసి రావాలన్నారు. ఇంకా స్థలాలు రాని వారికి రెండో దశలో అందిస్తామని తెలిపారు. సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను పంపిణీ రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా ఇక్కడ అందజేశారన్నారు. దీనికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌ల పూర్తి సహకారం అందించడంతో పట్టాల పంపిణీ సాధ్యమైందన్నారు. ఇదే చొరవతో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి అన్ని సౌకర్యాలతో జర్నలిస్టు కాలనీని అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం జర్నలిస్టులు ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్, సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, డీఎస్పీ రాజశేఖర్‌రాజులను శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టుల ఖాజా హమీదొద్దిన్, ఎండీ.అస్లాం, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు అయూబ్, రాష్ట్ర నాయకులు జి.వెంకన్న, మనోజ్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు మహేష్, నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు సైదులు, జయరాజు, ఖాజా నాజీమొద్దిన్, జంగాలక్ష్మణ్ పాల్గొన్నారు.

రైతును రాజు చేయడమే ప్రభుత్వ ధ్యేయం



డిండి ప్రాజెక్టు అలుగు వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

డిండి : రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు మండల కేంద్రంలో అలుగు పోస్తున్న డిండి ప్రాజెక్టు వద్ద సంబంధితాధికారులు శుక్రవారం నిర్వహించిన గంగా హారతి పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పట్టణంలోని ముత్యాలమ్మ ఆలయంలో కొనసాగుతున్న తీజ్ ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులను చెల్లించుకున్నారు. గిరిజనులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం స్థానిక ఈజే గార్డెన్‌లో నిర్వహించిన నూకం చంద్రకళ, చంద్రయ్య కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులైన అమృత్, దీప్తిని ఆయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌గౌడ్, ఇరిగేషన్ శాఖ వర్క్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, యువజన మండలాధ్యక్షుడు సాయికుమార్, నాగేశ్వరరావు, కాశన్న, వెంకటేష్, శ్రీనివాస్‌గౌడ్, సలయ్య, లక్ష్మణ్, ప్రవీణ్‌రెడ్డి, ఖలీం, బాలయ్య, వెంకటరమణ, బుచ్చిరెడ్డి, విజయేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎగిసిపడిన గంగమ్మ

డిండి : మండల కేంద్రానికి చెందిన బైరోజు జయమ్మ తన ఇంటి ఆవరణలో శుక్రవారం నూతన బోరు వేసింది. ఈ క్రమంలో డ్రిల్లింగ్ చేస్తుండగా పక్కన ఉన్న బైరోజు శంకరాచారి ఇంటిలోని మరో బోరు నుంచి ఆకస్మాత్తుగా గంగమ్మ ఉబికి వచ్చి ఒక్కసారిగా ఎగిసిపడింది. ఈ ఘటన చూసిన పలువురు ఆశ్చర్యానికి గురయ్యారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత



నగదు, నిత్యావసర సరుకులు అందజేస్తున్న లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ సభ్యులు

పెద్దవూర : మండలంలోని బట్టుగూడెం గ్రామానికి చెందిన చెన్ను శ్రీనివాస్‌రెడ్డికి నకిరేకల్‌కు చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆర్థిక సాయం అందించి పెద్ద మనస్సు చాటుకుంది. చెన్ను శ్రీనివాస్‌రెడ్డి ప్రమాదవశాత్తు ట్రాక్టర్‌పై నుంచి పడి నడుము, వెన్నెముకకు తీవ్రగాయాలై మంచానికే పరిమితమయ్యాడు. వృద్ధాప్యంలో ఉన్న తల్లి లక్ష్మమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులతో అల్లాడుతున్నారు. దీంతో ఈ నెల 9న 'ఏడేళ్లుగా మంచానికే పరిమితం' అన్న శీర్షికన సాక్షి కథనాన్ని ప్రచురించింది. ఈ కథనానికి స్పందించిన నకిరేకల్‌కు చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ శుక్రవారం బట్టుగూడెం గ్రామానికి చేరుకొని 50కిలోల బియ్యం, మూడు నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులు, రూ.2వేల నగదు, పండ్లు, కూరగాయలు ఇచ్చి దాతృత్వాన్ని చాటుకుంది. బాధితుడు శ్రీనివాస్‌రెడ్డి సాక్షి యాజమాన్యానికి, లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు రాధ, వేణుగోపాల్, పంచాయతీ కార్యదర్శి వజ్ర నాగిరెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, ఎల్లయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు, పాఠశాలలకు దాతల సాయం



నిడమనూరు : వాటర్‌ప్లాంట్ ప్రారంభిస్తున్న ఎంఈఓ వెంకన్న, ఉపాధ్యాయులు



హాలియా : జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేస్తున్న పూర్వవిద్యార్థులు

నిడమనూరు: విద్యార్థులకు ఎల్లప్పుడు బుసిరెడ్డి ఫౌండేషన్ చేయూతనందిస్తోందని చైర్మన్ పాండురంగారెడ్డి అన్నారు. శుక్రవారం నిడమనూరు శివారులోని గురుకుల పాఠశాలలో పలు నిర్మాణాలకు తనవంతు ఆర్థికసాయం అందజేశారు. పదో తరగతిలో ర్యాంకులు తెచ్చుకున్న వారికి ఆర్థిక సాయం అందజేసి, ఉన్నత చదువులకు సహకరిస్తానని చెప్పారు. అలాగే అన్నారు. శుక్రవారం నిడమనూరు ప్రాథమిక పాఠశాలలో దాత డాక్టర్ శింగిరి కొండ పవిత్ర, డాక్టర్ సుజయ్ అందజేసిన ప్యూరీఫైడ్ వాటర్‌ప్లాంటును ఎంఈఓ వెంకన్న ప్రారంభించారు.

నోటుబుక్స్ అందజేత

మాడుగులపల్లి : మండలంలోని బొమ్మకల్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్‌రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం బొమ్మకంటి గణేష్ సహకారంతో విద్యార్థులకు నోట్‌బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు.

చదువే లక్ష్యంగా ముందుకు సాగాలి

హాలియా : రిటైర్డ్ ఉద్యోగుల సంఘం హాలియా ఆధ్వర్యంలో శుక్రవారం అనుముల, తిరుమలగిరి(సాగర్), పెద్దవూర మండలాల్లో 2024–25 విద్యా సంవత్సరం పదో తరగతి వార్షిక ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ శ్రేణుల్లో ఉత్తీర్ణులైన 41 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున నగదు అందజేశారు. హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, సీఐ సతీష్‌రెడ్డి, రిటైర్డ్ ఉద్యోగుల పెన్షనర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కీసర యుగేందర్ రెడ్డి పాల్గొన్నారు.

నగదు ప్రోత్సాహక బహుమతులు

హాలియా హైస్కూల్ తొలి ప్రధానోపాధ్యాయుడు ముడుంబై రామానుజాచార్యులు స్మారకార్థం పూర్వ విద్యార్థులు, ఎంఆర్‌సీ ఫౌండేషన్ సహకారంతో శుక్రవారం పదిలో ఉత్తమ ఫలితాలు సాధించి ఒక్కో విద్యార్థికి రూ. 5వేల చొప్పున నలుగురు విద్యార్థులకు రూ. 20 వేలు నగదు ప్రోత్సాహక బహుమతుల అందజేసినట్లు మండల విద్యాధికారి కృష్ణమూర్తి తెలిపారు.

కుర్చీల బహూకరణ

నాగార్జునసాగర్ : స్థానిక పైలాన్‌కాలనీలోని ప్రభుత్వ ఆదర్శ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు బుచ్చిబాబు, కరుణాకర్, శివ లు శుక్రవారం 30ప్లాస్టిక్ కుర్చీలను హెచ్ఎం శేషుకు అందజేశారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎఫ్ఏ–1 లో అత్యధిక మార్కులు సాధించిన ఆరు నుంచి పదో తరగతి విద్యార్థులకు బహుమతులు అందించారు. బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సంస్థ బ్యాడ్జీలు, బెల్టులను అందజేశారు.

విద్యార్థులకు టై, బ్యాగులు

పెద్దవూర : మండలంలోని తుంగతుర్తి గ్రామానికి చెందిన జానపాటి సతీష్ తన తండ్రి జానపాటి కృష్ణయ్య స్మారకార్థం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, షూలు పంపిణీ చేశారు. పర్వేదుల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన ఇంద్రకంటి వెంకటయ్య స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్స్ అందజేశారు.

పాఠశాలకు ఇన్వర్టర్..

త్రిపురారం : స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అల్వాలపాడు మండల పరిషత్ ఉన్నత పాఠశాలకు రవి ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో ఇన్వర్టర్‌ను గుడిపాటి రవి కుమార్ అందజేశారు.

షూ, బెల్టుల పంపిణీ

గుర్రంపోడు : మండలకేంద్రంలోని ఆదర్శపాఠశాల విద్యార్థులకు శుక్రవారం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ పాండురంగారెడ్డి 470 మంది విద్యార్థులకు షూ ,బెల్టులు, ఐడీ కార్డు పంపిణీ చేశారు.